సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

98490 98674

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

9న మెగా లోక్ అదాలత్

గాజువాక : గాజువాక కోర్టు కాంప్లెక్స్‌లో వచ్చే నెల 9న నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని 13వ అదనపు జిల్లా జడ్జి షణ్ముఖరావు కోరారు. న్యాయమూర్తులు, న్యాయవాదులతో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కక్షిదారులకు సమయం, డబ్బు వృథా కాకుండా సత్వర న్యాయం అందడమే లక్ష్యంగా మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని కేసులను పరిష్కరించుకునే విధంగా కక్షిదారులకు అవగాహన కల్పించాలని న్యాయవాదులను కోరారు. సమావేశంలో న్యాయమూర్తులు ఇ.రాజేంద్రబాబు, వై.శ్రీలక్ష్మి, వై.ప్రేమలత, గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పాసైన విద్యార్థులకు ఉచిత శిక్షణ, ఉపాధి

అక్కిరెడ్డిపాలెం: డిగ్రీ పాసైన విద్యార్థులకు పేషెంట్ రిలేషన్స్ అసోసియేట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు బొల్లినేని మెడ్‌స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్.నాగేశ్వరరావు తెలిపారు. ఈ కోర్సును కీట్స్ సహకారంతో కృష్ణాజిల్లా నందిగామలోని కీట్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో, కిమ్స్ రీసెర్చ్ అండ్ ఫౌండేషన్ సహకారంతో హైదరాబాదులో నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి సదుపాయాలు కల్పిస్తామన్నారు. 2 నెలల శిక్షణ పూర్తయిన వెంటనే ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉద్యోగాలు కల్పిస్తామని తెలియజేశారు.

ధనుర్మాసోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

అగనంపూడి: జీవీఎంసీ 79వ వార్డు అగనంపూడి శాంతినగర్‌లోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వచ్చేనెల 16వ తేదీ నుంచి ధనుర్మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. నెల రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాలతో రూపొందించిన కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఆలయ, ఉత్సవ కమిటీల ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పశు వైద్యశాలకు తాత్కాలిక వసతికి కృషి



పశువైద్యశాలను పరిశీలిస్తున్న పూర్ణ

అగనంపూడి: దాతల సహకారంతో పశువైద్యశాలకు తాత్కాలిక వసతి ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానందశర్మ తెలిపారు. అగనంపూడిలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సహకారంతో పశువైద్యశాల నిర్మాణానికి సర్వే నంబర్ 115లో 17సెంట్లు స్థలం కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం లేదా స్టీల్‌ప్లాంట్ సీఎస్ఆర్ నిధులతో భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆస్పత్రి వైద్యురాలు పి.లావణ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన అధికారికి అభినందనలు



శ్రీనివాసరావును అభినందిస్తున్న యూనియన్ నాయకులు

అక్కిరెడ్డిపాలెం: బీహెచ్ఈఎల్ జీఎంగా పదోన్నతి పొందిన ఏజీఎం ఎం.ఎస్.శ్రీనివాసరావును సంస్థ ఏఐటీయూసీ యునైటెడ్ ఫ్రంట్ ప్రతినిధులు అభినందించారు. ఆయన్ను శుక్రవారం ఛాంబర్‌లో కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రతినిధులు సుభాకర్ సాహు, కొల్లి దేముడు, బొండ బాబూరావు, పి.వి.ఎస్.రాజు, జె.రాము, ఎ.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలు ప్రారంభం

విశాఖ స్పోర్ట్స్: డబ్ల్యూకేఐ కరాటే పోటీలను రాజ్యసభ ఎంపీ జి.వి.ఎల్.నరసింహారావు శుక్రవారం ప్రారంభించారు. పోర్ట్ స్టేడియంలో మూడురోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కాటా, కుమిటీ పోటీలు నిర్వహించనున్నారు. తొలుత జీవీఎల్‌తో పాటు వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, నిర్వాహక కమిటీ ప్రతినిధులు బేరీ విల్కిన్సన్, కరణంరెడ్డి నరసింగరావు, కాశీవిశ్వనాథ్, పేడాడ రమణికుమారి తదితరులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నాడు

పాతగాజువాక జంక్షన్‌ను దాటాలంటే వాహన చోదకులకు కత్తి మీద సాములా ఉండేది. ట్రాఫిక్‌లో బారులు దీరి ఉండాల్సిన పరిస్థితి. ఎంత అర్జెంట్ పనున్నా.. ట్రాఫిక్‌లో ఇరుక్కుంటే అక్కడి నుంచి కదలడం దైవాధీనంగా ఉండేది.

నేడు

ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రధాన జంక్షన్లను కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తోంది. ప్రధానంగా పాత గాజువాక జంక్షన్‌ను విస్తరించిన తరువాత సిగ్నల్ అవసరం లేకుండా పోయింది. రహదారి దాటడం చాలా సులువైంది.



జంక్షన్ జామ్ అవదిక..



విస్తరించిన అనంతరం పాతగాజువాక జంక్షన్

- విస్తరిస్తున్న ప్రధాన జంక్షన్లు
- గాజువాక జంక్షన్‌లో పూర్తయిన పనులు
- దశాబ్దాల నాటి సమస్యకు పరిష్కారం
- వాహనచోదకుల హర్షం



పాతగాజువాక జంక్షన్‌లో నేషనల్ హైవే

గాజువాక : పాత గాజువాక జంక్షన్‌లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న రోడ్లను విస్తరించి, ఆధునీకీకరించారు. ఈ జంక్షన్‌లో జాతీయ రహదారితో పాటు కొత్తగాజువాక మెయిన్ రోడ్, జాతీయ రహదారికి కణితి రోడ్‌ను అనుసంధానం చేసే 60 అడుగుల రోడ్, కొత్తగాజువాక జంక్షన్ నుంచి పాతగాజువాక జంక్షన్ చేరుకున్న వారు యూ టర్న్ తీసుకోవడం కోసం హైవే పైకి రాకుండా మరో ఎంట్రీని ఏర్పాటు చేయడంతో పాత గాజువాక కొత్తరూపును సంతరించుకుంది.

మరికొన్ని జంక్షన్ల విస్తరణ

పాతగాజువాక జంక్షన్ విస్తరణ అనంతరం అధికారులు మరో మూడు ప్రధాన జంక్షన్ల విస్తరణను చేపట్టారు.

- ఆటోనగర్ జంక్షన్ విస్తరణను రూ.36 లక్షలతో చేపట్టారు. ప్రస్తుతం రోడ్డుపై గల విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చుతున్నారు. ఇప్పటికే ఫ్రీలెఫ్ట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.
- వందడుగుల రోడ్ జంక్షన్ విస్తరణ పనులను రూ.40 లక్షలతో చేపట్టారు. ప్రస్తుతం జంక్షన్ మధ్యలో కల్వర్టు పనులను చకచకా నిర్వహిస్తున్నారు.
- శ్రీనగర్ జంక్షన్‌ను విస్తరించేందుకు ఇప్పటికే సర్వే పూర్తి చేశారు. రూ.40 లక్షలతో చేపట్టనున్న ఈ జంక్షన్ విస్తరణలో ఫ్రీలెఫ్ట్‌ను తొలుత అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.
- నిత్యం రద్దీగా ఉండే జగ్గు జంక్షన్ విస్తరణ కోసం జీవీఎంసీ అధికారులు ఇటీవలే ప్రతిపాదనలను ఆమోదించారు. దీనికోసం రూ.70 లక్షల నిధులు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఈ జంక్షన్ విస్తరణ, ఆధునికీకరణ కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

జంక్షన్ల విస్తరణ.. నిధులు

పాతగాజువాక జంక్షన్ రూ.72 లక్షలు	శ్రీనగర్ జంక్షన్ రూ.40 లక్షలు
ఆటోనగర్ జంక్షన్ రూ.36 లక్షలు	ప్రతిపాదనలు ఆమోదం పొందినది
వందడుగుల రోడ్ జంక్షన్ రూ.40 లక్షలు	జగ్గు జంక్షన్ రూ.70 లక్షలు



హైవేను అనుసంధానం చేస్తున్న 60 అడుగుల రోడ్



విశాలంగా మారిన ఆటోనగర్ జంక్షన్

అద్భుతంగా అభివృద్ధి చేశారు



పాతగాజువాక జంక్షన్‌ను చాలా బాగా అభివృద్ధి చేశారు. ఇప్పుడు జంక్షన్‌లోని వాహనాలు ఆగి ఉండాల్సిన పరిస్థితి లేకుండా అయిపోయింది. చాలా మోడర్న్‌గా కూడా ఎలివేషన్ ఇచ్చారు. ఇంత అందంగా తయారు చేయడం చాలా బాగా అనిపించింది.

– జి.జగన్నాథరావు, గాజువాక

ట్రాఫిక్ కష్టాలు తగ్గాయి



ఎంత దూరం ప్రయాణించినా పాతగాజువాక జంక్షన్‌కు వచ్చేసరికి వాహనాలు కదలని పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతామనే భయం లేదు. ఎవరికి కావాల్సిన రూట్‌లో వారు వెళ్లే విధంగా అభివృద్ధి చేశారు.

– ఎస్.హేమ సుందర్‌రెడ్డి, గాజువాక

కైలాసనగర్ గెడ్డ రిటైనింగ్ వాల్‌కు శ్రీకారం

- రూ.96 లక్షలతో నిర్మాణం
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగిరెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక : జీవీఎంసీ 66వ వార్డులోని కైలాసనగర్ గెడ్డ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.96 లక్షలతో ఈ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ గెడ్డ ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అన్ని వార్డుల్లోను అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, వార్డు నాయకులు కర్రి జగన్ మోహన్, రెడ్డి జగన్నాథం, పేరం రామకృష్ణారెడ్డి, దేముడుబాబు, శ్రీనివాస్, అప్పారావు, చిట్టిబాబు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల వేళ అప్రమత్తత అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గంగవరం పోర్టు ఫైర్ సేఫ్టీ అధికారులు

పెదగంట్యాడ: అగ్ని ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని గంగవరం పోర్టు ఫైర్ సేఫ్టీ హెడ్ కోటేశ్వరరావు అన్నారు. అదానీ గంగవరం పోర్టు ఆధ్వర్యంలో గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినపుడు వాటి నుంచి ఎలా తప్పించుకోవాలో మాక్ డ్రిల్ ద్వారా వివరించారు. పాఠశాలల్లో ఉండే అగ్నిమాపక యంత్రాలతో అగ్నిని ఎలా ఆర్పాలో చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మాలతి, పోర్టు సీఎస్సార్ మేనేజర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

నేడు స్టీల్‌క్లబ్ ఎన్నికలు

ఉక్కునగరం: స్థానిక సెక్టార్-1 స్టీల్‌క్లబ్ పాలకవర్గం ఎన్నికలు శనివారం నిర్వహించనున్నారు. ప్రస్తుత పాలకవర్గం కాలపరిమితి ముగియడంతో నూతన పాలకవర్గం నియామకం కోసం ఎన్నికల అధికారి జె.వి.రావు నోటిఫికేషన్ జారీ చేశారు. స్టీల్‌క్లబ్‌లో ప్రస్తుతం 975మంది సభ్యులు ఉన్నారు. క్లబ్ కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారితో పాటు గ్రూప్-1 నుంచి ఇద్దరు, గ్రూప్-2 నుంచి ఐదుగురిని సభ్యులు ఎన్నుకుంటారు. కార్యదర్శి పోస్టుకు నలుగురు, సంయుక్త కార్యదర్శి పోస్టుకు నలుగురు , కోశాధికారి పోస్టుకు ఇద్దరు పోటీలో ఉన్నారు. గ్రూప్-1లోని రెండు పోస్టులకు ముగ్గురు పోటీ పడుతుండగా, గ్రూప్-2లోని ఐదు పోస్టులకు ఎనిమిది మంది పోటీలో ఉన్నారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడున్నర గంటల వరకు,సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం కౌంటింగ్ నిర్వహించి, ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

మార్మోగిన శివ నామస్మరణ

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలోని ఉమామహేశ్వరస్వామి ఆలయం శివనామ స్మరణతో మార్మోగింది. ఏకాదశిని పురస్కరించుకుని గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు అర్ధ ఏకాహం నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని, దీపారాధన చేశారు.

గాజువాక చేరిన ప్రజా చైతన్యయాత్ర



ప్రజా చైతన్యయాత్ర చేస్తున్న విజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న దేవన్‌రెడ్డి

పెదగంట్యాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలుచుకోవాలని కోరుతూ ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, ఈదుమూడి గ్రామానికి చెందిన కావూరి విజయ్‌కుమార్ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర (పాదయాత్ర) విజయవంతం కావాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి ఆకాంక్షించారు. వైఎస్సార్ కడప జిల్లా, ఇడుపులపాయ నుంచి ప్రారంభించిన ఈ యాత్ర శుక్రవారం గాజువాక చేరుకుంది. ఈ మేరకు తమను మర్యాదపూర్వకంగా కలిసిన విజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే నాగిరెడ్డి, తిప్పల దేవన్‌రెడ్డి సత్కరించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం ఇటువంటి యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఈ రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలంటే ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఇడుపులపాయలో సెప్టెంబర్ 12న యాత్ర ప్రారంభించామని తెలిపారు. ఇచ్ఛాపురంలోని ప్రజా సంకల్ప పాదయాత్ర స్థూపం వద్ద వచ్చే నెల 21న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం రోజున యాత్ర ముగుస్తుందని తెలియజేశారు.

క్రీడల్లో రాణించిన విద్యార్థులకు సత్కారం



విజేతలను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

అగనంపూడి: గొన్నా ఇంజినీరింగ్, ఎంబీఏ కళాశాలల తరపున వివిధ క్రీడల్లో పాల్గొని, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులను గొన్నా విద్యా సంస్థల కార్యదర్శి గొన్నా హేమచంద్రనాయుడు ఘనంగా సత్కరించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు భవిష్యత్తులో బాగా రాణించాలని ఆకాంక్షించారు. గొన్నా కళాశాల అధ్యాపకురాలు, మైథాలజీ, ఇండియన్ నవలల రచయిత్రి ఇందూరు పార్వతి (బిందు)ని ఆయన సన్మానించారు. బిందు మరిన్ని మంచి రచనలు చేసి, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే రావాలన్నది ప్రజల ఆకాంక్ష

- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి
- 65,69, 71, 87 వార్డుల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్'



87వ వార్డులో సంక్షేమ పథకాల డిజిటల్ డిస్‌ప్లే బోర్డులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక : ఆంధ్రప్రదేశ్‌కు జగన్ మోహన్‌రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నది ప్రజల ఆకాంక్ష అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు ఆధ్వర్యంలో దత్తసాయినగర్ సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఇతర ఏ రాష్ట్రంలో అభివృద్ధి గాని, పథకాలు గాని మన రాష్ట్రంతో సాటి రావన్నారు. అందుకే జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాజాన వెంకటరావు, నాయకులు అప్పలాచారి, మిద్ది రమేష్ కుమార్, మురళీధర్, రాజాన పవన్ కల్యాణ్, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.



71వ వార్డు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

పేదల పక్షపాతి సీఎం జగన్

కూర్మన్నపాలెం: పేదల పక్షపాతి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. పేదల కోసం పార్టీని స్థాపించి, వారి సంక్షేమం కోసం నిరంతరం తపిస్తున్నారన్నారు. జీవీఎంసీ 87వ వార్డు ఎరుకులవీధి సచివాలయం-1 పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ముందుగా పార్టీ జెండాను ఎగరవేశారు. సచివాలయంలో డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు.కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి వాడపల్లి రామచంద్రరాజు, మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, కోమటి రమాదేవి, వంద్రాసి సన్యాసిరావు, దుగ్గపు దానప్పలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన

అక్కిరెడ్డిపాలెం: సీఎం జగన్ సుపరిపాలన అందించడంతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. 69వ వార్డు నాతయ్యపాలెంలో శుక్రవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయ పరిధిలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించే డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి, నాయకులు ఈగలపాటి యువశ్రీ, గంధ్రెడ్డి రామునాయుడు, వార్డు మహిళా అధ్యక్షురాలు కమరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.



నాతయ్యపాలెం-1 సచివాలయంలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డు ఆవిష్కరణ

నాలుగున్నరేళ్లలో అన్ని వర్గాలకు లబ్ధి

పెదగంట్యాడ: జగనన్నతోనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని 65వ వార్డు గిరిజాకాలనీలో కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు మద్దాల అప్పారావు. లోకనాథం, నాగిశెట్టి శ్రీను, మంగునాయుడు, ఇరోతి గణేష్, పి.రాజు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే విజయం

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం కార్మిక సంక్షేమానికి చేటు అని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాలతో ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 1016వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ ఎస్ఎంఎస్-1 విభాగ కార్మికులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో నిర్వహిచనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

గణేష్‌కు ఘన స్వాగతం

ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎం. గణేష్ తిరుపతి వరకు కాలినడకన చేపట్టిన ఉక్కు సంకల్ప యాత్ర విజయవంతంగా ముగిసింది. 22 రోజుల యాత్రను పూర్తి చేసుకుని శుక్రవారం తిరిగి వచ్చిన గణేష్‌కు ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు దీక్ష శిబిరం వద్ద ఘన స్వాగతం పలికారు.